ఎరువుల కొరత లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే విజయుడును కోరిన ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి

ఎమ్మెల్యే విజయుడితో మాట్లాడుతున్న ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యడు యుగంధర్‌రెడ్డి

అయిజ, అక్టోబర్ 23 : యాసంగి పంటల సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారని, అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి ఎరువుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడును అయిజ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి కోరారు. బుధవారం కర్నూల్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. వానకాలం పంటల సాగు చివరిదశలో ఉండడం, యాసంగి పంటల సాగుకు సిద్ధమవుతుండటంతో ఎరువుల అవసరం అధికంగా ఉంటుందని, ఈ సమయంలో ఎరువులు దుకాణాలకు విరివిగా సప్లై చేసేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. అయిజ మండలంలో ఆర్డీఎస్ ఆయకట్టుతోపాటు నెట్టెంపాడ్ ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టులో రైతులు పంటల సాగు చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ అధికారులతో మాట్లాడి ఎరువుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ యాజమాని హన్మంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హార్టికల్చర్ పంటల పరిశీలన

మల్దకల్, అక్టోబర్ 23 : మండలంలోని పెద్దతండా గ్రామ పంచాయతీలో రెండో రోజు బుధవారం ట్రైనీ సివిల్ సర్వీస్ అధికారులు పర్యటించారు. ముందుగా ప్రజలతో ముచ్చటించారు. అనంతరం గత ప్రభుత్వంలో నిర్మించిన ప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్లు, డంపింగ్ యార్డులను పరిశీలించారు. అలాగే ఆమ్లేట్ గ్రామైన ఎలమబండ చిన్న తండాలో పర్యటించారు. చిన్న తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆశ్రమ ఫౌండేషన్ నిర్వాహకులు బ్యాగులు, మ్యాట్లను ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే హార్టికల్చర్ ద్వారా పెంచుతున్న చినీ తోటలను పరిశీలించి రైతులతో పంట దిగుబడిపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, ఎంపీవో రాజశేఖర్, సీడీపీవో నాగరాణి, గ్రామ కార్యదర్శి నర్సింహులు, ఉపాధి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

రైతు సదస్సుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల, అక్టోబర్ 23 : ఈనెల 26న జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహించే రైతు అవగాహన సదస్సుకు సంబంధిత శాఖ అధికారులు పెద్దఎత్తున రైతులను తరలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ తన చాంబర్‌లో రైతు అవగాహన సదస్సు ఏర్పాట్లపై పంచాయతీ, వ్యవసాయ, హార్టికల్చర్, డీఆర్‌డీవో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సదస్సు శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహిస్తారన్నారు. రైతులకు సంబంధించిన స్టాళ్ల ఏర్పాటు చేయాలన్నారు. ఈ సదస్సులో ప్రధానంగా రైతులకు ఉద్యానవన పంటలపై అవగాహన కల్పించేందుకు శాస్త్రవేత్తలు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు శ్యాంసుందర్, అక్బర్‌పాషా, సక్రియనాయక్, సంగీత లక్ష్మి పాల్గొన్నారు.

NAVABHARATHI COLLEGE OF EDUCATION
(Approved by N.C.T.E. - New Delhi and Affiliated to Palamuru University - Mahabubnagar)
VIDYANAGAR COLONY, PEBBAIR – 509104, WANAPARTHY – DISTRICT, TELANGANA STATE.
COLLEGE CODE: NBCP
SPOT ADMISSIONS INTO B.Ed. COURSE FOR THE ACADEMIC YEAR 2024-2025.
The following Candidates allotted by Convener **TG Ed.CET-2024,** has not reported to the college till date. He/She has to report the college on or before **28-10-2024 at 5 P.M.** otherwise his/her admission will be treated as cancelled and vacancy will be filled with eligible candidates in Spot Admissions on **30-10-2024** at **11:00 A.M. to 5:00 P.M.** in the college premises.

Sl.No.	Rank	H.T. No.	Name	Region	Caste	Sex	Allotment Details	Phase	Methodology
1	9018	2426801033	K A DEVAKUMARI	OU	SC	F	REG_OPEN_OU_GEN	Special Round	BIO.SCIENCES
2	19580	2425201904	RACHARLA MANUSHA	OU	ST	F	REG_ST_OU_GEN	Special Round	BIO.SCIENCES
3	8104	2426801270	GUVVA SWATHI	OU	BC-D	F	REG_OPEN_OU_FEMALE	Special Round	MATHEMATICS
4	20137	2426801039	U JYOTHSNA SREE	OU	BC-A	F	REG_BCA_OU_GEN	Special Round	MATHEMATICS
5	20795	2425111111	SHYAMDAS	OU	SC	M	REG_SC_OU_GEN	Special Round	MATHEMATICS
6	22739	2426801627	S SAIKUMAR	OU	SC	M	REG_SC_OU_GEN	Special Round	PHY.SCIENCES
7	23576	2426801579	B REVATHI	OU	BC-A	F	REG_BCD_UNR_GEN	Special Round	SOCIAL STUDIES
8	26522	2425101782	G SHIVALEELA	OU	BC-A	F	REG_SC_OU_GEN	Special Round	SOCIAL STUDIES

and Nineteen (19) Seats are not allotted to our college from TG Ed. CET-2024. Therefore Total Vacant Seats :27 Seats.
Correspondent . Contact : 9440835139.

TAGORE COLLEGE OF EDUCATION
(Approved by N.C.T.E. New Delhi and Affiliated to Palamuru University - Mahabubnagar)
TEACHERS COLONY, IEEJA - 509 127, JOGULAMBA GADWAL – DISTRICT, TELANGANA STATE.
COLLEGE CODE : TAGR
SPOT ADMISSIONS INTO B.Ed. COURSE FOR THE ACADEMIC YEAR 2024-2025.
The following Candidates allotted by Convener TG Ed.CET- 2024, has not reported to the college till date. He/She has to report the college on or before **28-10-2024**. Otherwise his/her admission will be treated as cancelled and vacancy will be filled with eligible candidates in Spot Admissions on **30-10-2024** at **11:00 A.M. to 5:00 P.M.** in the college premises.

S.No.	Rank	H.T. No.	Name	Reg	Caste	Sex	Allotment Details	Phase	Methos
1	20063	2426605105	GONELA CHANDINI	OU	BC-D	F	REG-BCB-OU-FEM	Spl.Round	BIO.SCI
2	21968	2425107080	U. YASHODA	OU	BC-D	F	REG-BCB-OU-FEM	Spl.Round	BIO.SCI
3	27703	2426006006	THODASAM VIJAY KUMAR	OU	ST	M	REG-ST-OU-GEN	Spl.Round	BIO.SCI

and (10) Ten Seats are not allotted to our college from TGEd.CET- 2024.
Therefore Total Vacant Seats: **13**
For further details, contact : **9885853791, 9885714938**
Email ID:tagr3314@gmail.com
Correspondent : M. SUMAN KUMAR

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ప్లాటు అమ్మబడును
టీచర్స్ కాలని హౌస్ బిల్డింగ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, వనపర్తి టౌన్‌కు సంబంధించిన **ప్లాటు నెం.96, సర్వే నెంబరు 1136** DTCP Layout కు సంబంధించిన ఈ ప్లాటును సొసైటీ వారు అందరి సమ్మతముతో వేలం వేసి అమ్మబడుచున్నది. కావున ఆసక్తి గల వారు తేది 28-10-2024 సోమవారం నాడు ఉ॥ 11-00 గంటలకు వేలం పాటలో పాల్గొనగలరు.
వివరాలకు సంప్రదించండి :
సొసైటీ సభ్యులు
9441167447
7702546708
9440737106

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి, చిత్రంలో ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, అక్టోబర్ 23 : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్‌లో రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన బుధవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ ఆర్.గిరిధర్ తరపున జిల్లాలోని అన్ని మండలాల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు తమ పరిధిలో ఉన్న రోడ్డు ప్రమాద స్థలాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యలపై ఒక్కో మండలం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యంగా జిల్లా గుండా వెళ్తున్న జాతీయ రహదారి 44పై బ్లాక్ స్పాట్లు, జిల్లా రహదారులు, మున్సిపాలిటీలో గల రోడ్డు ప్రమాదాల స్థలాలను గుర్తించారు. జాతీయ రహదారిపై వెల్టూర్ జంక్షన్, పాలెం జంక్షన్, మదర్‌థెరిస్సా కొత్తకోట కూడలిని అమడబాకుల, నాటవెళ్లి, తోమాలపల్లి, ఆనంద భవన్ జంక్షన్ పెబ్బేరు, మోడల్ స్కూల్ పెబ్బేరు, రంగాపూర్ కూడలిలను ప్రమాద స్థలాలుగా గుర్తించారు. గుర్తించిన ఈ బ్లాక్ స్పాట్‌ల్లో సూచిక బోర్డులు, బ్లింకింగ్ లైట్లు, హైమాస్ట్ లైట్, తెల్ల రంబల్ స్ట్రిప్స్, వాహనాలు పార్కింగ్ స్థలం వంటివి ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎక్కడైనా రోడ్డు ఆక్రమణకు గురై ఉంటే వెంటనే నోటీసులు జారీ చేసి తొలగించాలని ఆదేశించారు. జిల్లాలోని మున్సిపాలిటీ పరిధి, మండల స్థాయి రోడ్లు ఎక్కడెక్కడ ప్రమాద స్థలాలను గుర్తించారో అక్కడ సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, రాత్రివేళలో కని పించడానికి హైమాస్ట్ లైట్ ఏర్పాటు, రోడ్డు మలుపుల్లో ముళ్ల పొదల తొలగింపు వంటి చర్యలు తక్షణమే తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు ఫ్లెక్సీలు, ఇతరత్రా అడ్డంకులు, ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలోని దవాఖానలు, షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో సెల్లార్లు ఖచ్చితంగా ఉండాలని, సెల్లర్లలో వాహనాలను పార్కింగ్ చేసేందుకు మాత్రమే ఉపయోగించే విధంగా చూడాలని ఆదేశించారు. కొత్తగా లైసెన్స్ తీసుకోవాలనుకునే వారిని గుర్తించి వారికి ట్రాఫిక్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగిన వెంటనే 1033 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన చోటికి ఆర్టీవో, వైద్య అధికారులు, పోలీసులు చేరుకొని తగు నివేదికలు సిద్ధం చేసి ఆన్ లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. రోడ్లపై నడిచే కేజ్‌వీల్ వాహనాలను గుర్తించి కేసుతో పాటు వాహనం సీజ్ చేయాలని పోలీస్, ఆర్టీఏ అధికారులను ఆదేశించారు.

1098 టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలి

బాల్య వివాహాలను అరికట్టేందుకు ఈ వారం పాడ్ వివిధ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. బాల్య వివాహాలు నివారించేందుకు అన్ని మండలాల్లో మండల స్థాయి కమిటీలు, గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. తాసీల్దార్లు, పోలీస్ ఇన్స్పెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు బాల్య వివాహాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత తల్లిదండ్రులు, వివాహంలో పాలుపంచుకునే వారందరిపై కేసులు పెట్టాలని సూచించారు. ప్రతి నెలా 30వ తేదీన నిర్వహించే సివిల్ రైట్స్ డే రోజును బాల్య వివాహాల నియంత్రణ, అవగాహన కోసం వినియోగించుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు జరిగినా, అమ్మాయిల ఇవ్‌టీజింగ్ జరిగినా, అమ్మాయిలపై జరిగే ఎలాంటి హింసలకైనా 1098కు ఫోన్ చేయాలని, అమ్మాయిల భద్రత కోసం 1098 టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

రోడ్డు భద్రతా కమిటీ సమావేశం అనంతరం అక్కడే మాదక ద్రవ్యాల నివారణపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల తయారీ, వినియోగంపై డేగ కన్ను ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేశామని, కమిటీ సభ్యుల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కోసం కొత్తకోటలో ట్రాఫిక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారని, కొత్తగా లైసెన్స్ పొందే వారికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. దొంగతనాలను అరికట్టేందుకు, ఇతర సామాజిక భద్రతకు అవసరమైన సీసీ కెమెరాలు సమకూర్చుకునేందుకు కలెక్టర్ అవసర మైన మేరకు నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేశ్, అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, రోడ్లు భవనాలు కార్యనిర్వహక ఇంజినీర్ దేశ్యా నాయక్, ఆర్డీవో పద్మావతి, ఆర్టీఏ మానస, జాతీయ రహదారుల అధికారులు, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, జిల్లా సంక్షేమ అధికారిణి లక్ష్మమ్మ, డాక్టర్ సాయినా యక్, ఎస్సైలు, తాసీల్దార్లు, మున్సిపల్ కమిషర్లు ఉన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యం

గద్వాల, అక్టోబర్ 23 : పది నెలల కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో విద్యార్థులను నిరుద్యోగులను రెచ్చగొట్టి పూర్తిగా విద్యావ్యవస్థపైన ఉక్కుపాదం మోపి బడుగు, బలహీన వర్గాలకు విద్యను దూరం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పూర్తిగా విద్యావ్యవస్థపై నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయడానికి జిల్లాలోని అన్ని కళాశాలల్లో బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం కమిటీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేసే నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతామన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడానికి కేసీఆర్ ప్రభుత్వం గురుకులాలు ఏర్పాటు చేస్తే వాటిని మూసివేసే కుట్ర ప్రస్తుత ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇవాళ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలు ఎంబీబీఎస్ సీట్లు సాధిస్తున్నారంటే అది కేవలం కేసీఆర్ తీసుకొచ్చిన 33మెడికల్ కళాశాలల వల్లనే అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల రోడ్లకు మీదకు వచ్చే పరిస్థితి నెలకొందన్నారు. గత కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేస్తే వాటిలో ప్రస్తుత ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించక, అద్దెలు చెల్లించక వాటిని మూసివేసే కుట్రలో భాగంగానే యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పేరుతో విద్యార్థులను మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఆశాఖ నాయకులు మాజ్, వీరేశ్, ముని, ముత్తాలి, ఖాజావలీ, గోపాల్, మాధవ్,రూపేస్ శాంతన్న పాల్గొన్నారు.

దైవారాధనతో మానసిక ప్రశాంతత

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత, అక్టోబర్ 23: దైవారాధనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆ ప్రశాంతతతోనే నేడు విశ్వకర్మ జగద్గురు దేవేంద్రాచార్య మహాస్వాముల ఆరాధనా మహోత్సవాలను గ్రామస్తులు, భక్తులు ఘనంగా నిర్వహించుకుంటున్నారని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, అమ్మాపురం దొర శ్రీరాం భూపాల్ పేర్కొన్నారు. మండలంలోని నాగల్‌కడ్మూర్ గ్రామంలోని దేవేంద్రాచార్యుల మఠంలో మూడురోజులుగా నిర్వహిస్తున్న మహోత్సవాల ముగింపు కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి వేదపండితులు, మఠం నిర్వాహకులు నర్సింహాచార్యులు పుర్ణకుంభతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే, శ్రీరాం భూపాల్ ప్రత్యేక పూజలు చేసి హోమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి అయ్యూబ్‌ఖాన్, గ్రామ అధ్యక్షుడు జగన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సింలు గౌడ్, మాసీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, విష్ణు, మహి మూడ్‌ఉన్నారు.

ఆగ్రోస్ సెంటర్‌లో ఈపాస్ సేవలు ప్రారంభం

ఇటిక్యాల, అక్టోబర్ 23 : జాతీయ రహదారి పక్కన జింకలపల్లె స్టేజీ వద్ద ఉన్న ఆగ్రోస్ కేంద్రాన్ని బుధవారం జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి సక్రియానాయక్ తనిఖీ చేసి ఈపాస్ సేవలను ఏర్పాటు చేయించారు. ఆగ్రోస్ కేంద్రం ఏర్పాటు అయిన ఐదారేండ్లలో ఈపాస్ లేకవడంతో రైతులు ఇక్కడ ఎరువులను పొందాలంటే చాలా ఇబ్బందులు పడేవారు. ఆగ్రోస్ కేంద్రం ఏర్పాటు చేసిన వ్యక్తి (కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో) ఎర్రవల్లి చౌరస్తాలోని ఎరువుల దుకాణం నుంచే ఈపాస్ అందజేస్తూ ఆగ్రోస్ కేంద్రం సేవలను అక్కడినుంచే రైతులకు అందజేస్తుండటంతో ఈతం తంగం అంతా వ్యవసాయ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించేవారు. వారం రోజుల కిందట 'సెంటర్ ఒక చోట.. సేవలు మరోచోట' అని 'నమస్తే తెలంగాణ' దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి సక్రియానాయక్ ఆగ్రోస్ కేంద్రం నుండే ఈపాస్ అందేలా చర్యలు చేపట్టారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి రవికుమార్ ఉన్నారు.

కోళ్ల పందెం రాయుళ్ల అరెస్ట్

ధరూరు, అక్టోబర్ 23 : కోళ్ల పందెం ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై అబ్దుల్ షుకూర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని నెట్టెంపాడు శివారులోని పాతపాలెం వాగు సమీపంలో మంగళవారం కోడి పందెం ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు దాడులు చేయగా, ఏడుగురు పట్టుబడినట్లు తెలిపారు. నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, మూడు బైక్‌లు, పది కోళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వాల్మీకి మహర్షిని బోయలు ఆదర్శంగా తీసుకోవాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు

తుమ్మలచెర్వులో నిర్వహించిన వాల్మీకి విగ్రహావిష్కరణలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు

గట్టు, అక్టోబర్ 23 : బోయలు వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు స్పష్టంచేశారు. మండలంలోని తుమ్మలచెర్వులో బుధవారం నిర్వహించిన వాల్మీకి విగ్రహావిష్కరణలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి బోయలు అన్నిరంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అంగడి బస్వరాజు, నాయకులు చిన్నిపాడు ఆంజనేయులు, గట్టన్న, ఆంజనేయులు, రామునాయుడు, బాసు గోపాల్, నాగరాజు, నల్లారెడ్డి, రామకృష్ణ, నర్సిం హులు, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రైతు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పెద్దమందడి: గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న మండల నాయకులు

పెద్దమందడి, అక్టోబర్ 23: ఈ నెల 29న వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే రైతు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ జెడ్పీ చీఫ్ రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వేణు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని గ్రామాల్లో వారు పర్యటించి బీఆర్ఎస్ నాయకులను కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29న నిర్వహించే రైతు నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టేందుకు ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగేంద్రయాదవ్, కుమార్‌యాదవ్, వెంకటేశ్, సురేశ్‌కుమార్, రఘువర్ధన్‌రెడ్డి, అంజి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవల్లి మండలంలో..

రేవల్లి, అక్టోబర్ 23 : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘురామారావు మాట్లాడుతూ ఈనెల 29 తేదీన నిర్వహించే రైతు నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే హరీశ్‌రావు, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి హాజరవుతున్నారని, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బోర్ల భీమయ్య, జిల్లా నాయకులు దొడ్ల రాములు, మహిమూద్, రాంచంద్రయ్య, నర్సింహ, జానయ్య, రాములు, శేషయ్య, అల్తాఫ్, ఖాజా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘురామారావు

అంకితభావంతో పనిచేయాలి

- ఎస్పీ శ్రీనివాసరావు

వడ్డేపల్లి, అక్టోబర్ 23 : పోలీసు సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తే ప్రతినెలా రివార్డులను అందజేస్తామని ఎస్పీ శ్రీ వాసరావు అన్నారు. బుధవారం శాంతినగర్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, క్రమశిక్షణ పాటించాలన్నారు. అనంతరం స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీఐ టాటాబాబు, మానవపాడు, శాంతినగర్, అయిజ, రాజోళి ఎస్సైలు, శాంతినగర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

మానవపాడు, అక్టోబర్ 23 : పోలీస్ సిబ్బంది బాధ్యతగా మెలుగుతూ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. బుధవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన వెంట శాంతినగర్ సీఐ టాటా బాబు, ఎస్సై చంద్రకాంతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ తెలుగు సదస్సులో బైరోజు సోదరులకు సన్మానం

వనపర్తి టౌన్, అక్టోబర్ 23: మహబూబ్‌నగర్ ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రపంచ అంతర్జాతీయ సదస్సులో వనపర్తికి చెందిన బైరోజు చంద్రశేఖర్ బైరోజు శ్యాంసుందర్ కపిలవాయి వ్యాసాలలో దేవాలయాల ప్రస్తావన, చారిత్రక అంశాలు అనే అంశాలపై ప్రసంగించి పత్ర సమర్పణ చేసినందుకు గానూ వీరిని సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజావాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ కళాశాల విద్యా జాయింట డైరెక్టర్ డా.జి యాద గిరి, ప్రొఫెసర్ ఎస్ రఘు, ప్రముఖ న్యాయవాదులు మనోహర్‌రెడ్డి, బుర్రి వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపాల్ పద్మావతి, సంచాలకులు డా.కే కృష్ణమూర్తి పాల్గొన్నారు.

దేవస్థానానికి అన్నదాన సత్రం అప్పగింత

గద్వాల (అలంపూర్), అక్టోబర్ 23 : కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన ప్రసాద్ స్కీం భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించిన అన్నదాన సత్రాన్ని బుధవారం ప్రసాద్ స్కీం అధికారులు అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానానికి స్వాధీనం చేశారు. కార్యక్రమంలో ఈవో పురేందర్‌కుమార్, ఆలయ పాలక మండలి చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, టూరిజం శాఖ డిప్యూటీ ఇంజినీర్ పరు